సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్
ఆదివారం 28 ఏప్రిల్ 2024
పేజీలు : 9

# రెండో విడత ర్యాండమైజేషన్ పూర్తి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 27)ః

లోక్ సభ ఎన్నికల పోలింగ్ సిబ్బంది రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి కలెక్టర్ గౌతం పోట్రూ తెలిపారు. శనివారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ లోని ఎన్ఐసి హాల్లో పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్: ఎం ఎస్ ప్రియాంక శుక్లా పర్యవేక్షణలో ఎన్నికల అధికారి గౌతం రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి గౌతం పోట్రూ మాట్లాడుతూ..

మిగతా 2లో

# దేశంలో కమ్యునల్ పార్టీ అంటే కాంగ్రెస్ పార్టీనే : కొండా

- చేవెళ్లలో భారీ మెజార్టీతో గెలుపొంది మోదీకి బహుమతిగా ఇస్తాం
- ఇండీ కూటమి కూలిపోతోంది రాహుల్ వాయనాడ్‌కి పారిపోయాడు
- కోడిగుడ్లు, కోళ్లదాణ, భూకబ్జా చేసేటోళ్లు కొండాపై ఆరోపణ చేస్తారా ?
- బీజేపీ యువ యోర్చా ముందు ఎవరూ నిలువ లేరూ కొండా విశ్వేశ్వర్ రెడ్డి
- మైనార్టీ రాజకీయ్యాలు చేస్తు దేశాన్ని విడట్టేది కాంగ్రెస్ పార్టీనే
- దేశంలో మతపరమైన రిజర్వేన్లతో బీసీ వర్గాలు తీవ్రంగా నష్టపోతారు




శంషాబాద్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 27) : భారత దేశంలో మత రాజకీయాలు చేస్తు కమ్యునల్ వ్యవహారాలు చేసేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని చేవెళ్ల బీజేపీ పార్లమెంటు అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. శంషాబాద్ మున్సిపల్ పరిధిలో భారతీయ జనతాపార్టీ యువమోర్చా ఆద్వర్యంలో యువ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల పార్లమెంటు బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, తోకల శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర యువమోర్చా అధ్యక్షులు సేవెళ్ల మహేందర్ , జిల్లా యువమోర్చా అధ్యక్షులు యాదీష్ తదితరులు ముఖ్య అతిధిలుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి యువ కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతు... భారతేశంలో నరేంద్రమోదీని మరో సారి ప్రధానిగా చూడాలంటే నేడు కేవల యువత చేతీలోనే ఉన్నది అందులో బీజేపీ యువ మోర్చా శక్తి తోనే సాధ్యమౌతుందని అన్నారు. మనం చేవెళ్లలో భారీ మెజార్టీతో గెలుపొంది మోదీకి చేవెళ్ల పార్ల మెంటును బహుమతిగా ఇవ్వాలని యువ మోర్చా నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

మిగతా 2లో

మానవతా దృక్పథంతో

# వైద్యసేవలు అందించాలి

మాన్సాన్ పల్లిలో విజయ్ చంద్ర ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఏప్రిల్ 27):

మానవతా దృకృథంతో వైద్యపేవలు అందించాలని మాజీ మంత్రి ,ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని మాన్సాన్‌పల్లి చౌరస్తాలో విజయ్ చంద్ర ఆసుపత్రిని కల్వకోల్ మాజీ ఉపసర్పంచ్ బొజ్జం విజయ చంద్ర యాదవ్ ,డాక్టర్ బొజ్జం ప్రవీణ్ యాదవ్,కొర్ర స్రవంతిలతో ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని ,పేద వారి అందుబాటులో ఉండే విధంగా వైద్యం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మిగతా 2లో

# పశువులను తరలిస్తున్న కంటైనర్ పట్టివేత



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(ఏప్రిల్, 27): ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా పశువులను తరలిస్తున్న భారీ కంటైనర్‌ను శనివారం ఘట్‌కేసర్ పోలీసులు పట్టుకున్నారు. సిఐ సైదులు తెలిపిన వివరాల ప్రకారం తెల్లవారు జామున తమకు వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు యంనంపేట్ చౌరస్తాలో తమ సిబ్బందితో వాహనాలను తనిఖీ చేశామని, ఈక్రమంలో ఓ వ్యక్తి భారీ కంటైనర్‌లో నవపేట్ సంత నుండి 46 గేదలు, దున్నపోతులను అనంతపురం జిల్లా మైదుకూరు సంతకు అతిక్రూరంగా తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. కంటైనర్‌ను, డ్రైవర్‌తో పాటు పశువుల యజమానిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు సిఐ సైదులు తెలిపారు.

# పోలింగ్ సిబ్బందికి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

- పాల్గొన్న సాధారణ పరిశీలకులు, రాజేందర్ కుమార్ కటారియా, పోలీస్ పరిశీలకులు కాలురామ్ రావత్
- ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించిన రంగారెడ్డి,వికారాబాద్ కలెక్టర్‌లు శశాంక,నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఏప్రిల్27)ఃసాధారణ, పోలీస్ పరిశీలకుల సమక్షంలో పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియను చేవెళ్ల పార్లమెంటరీ రిటర్నింగ్ అధికారి,రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక, వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డిలు నిర్వహించారు. చేవేళ్ళ పార్లమెంటు నియోజకవర్గ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా శనివారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా, వికారాబాద్ జిల్లాల పోలింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను సాధారణ పరిశీలకులు, రాజేందర్ కుమార్ కటారియా, పోలీస్ పరిశీలకులు కాలురామ్ రావత్ ల సమక్షంలో పూర్తి చేశారు. రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ శశాంక, వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డితో కలిసి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఎన్.ఐ.సి హాల్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. జనరల్ అబ్జర్వర్ ర్యాండమైజేషన్ ను నిశితంగా పరిశీలించారు. పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో గల పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులను, ఓపీఓ లను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. జిల్లాలోని ఎనిమిది సెగ్మెంట్ల పరిధిలో మొత్తం 3306 పోలింగ్ కేంద్రాలు ఉండగా, తగిన సిబ్బందిని పోలింగ్ విధుల కోసం నియమించడం జరిగిందన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ప్రతి నియోజకవర్గం పరిధిలో పోలింగ్ నిర్వహణ కోసం ప్రత్యేకంగా ఐదు పోలింగ్ కేంద్రాల చొప్పున మహిళా బృందాలను, ఒకటి చొప్పున దివ్యాంగుల బృందం, యువతతో కూడిన పోలింగ్ బృందాలను ఎంపిక చేయడం జరిగిందని వివరించారు. పోలింగ్ సిబ్బందికి ఇప్పటికే ఎంపిక చేసిన వివిధ కేంద్రాలలో మాస్టర్ ట్రైనర్స్ చే పోలింగ్ నిర్వహణపై మొదటి విడత శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందని, మే 1, 2వ తేదీలలో రెండవ విడత శిక్షణకు ఏర్పాట్లు చేశామని కలెక్టర్లు పరిశీలకులకు వివరించారు. రిజర్వు సిబ్బంది సైతం అందుబాటులో ఉంటారని, పోలింగ్ కేంద్రాలకు కేటాయించబడిన ప్రతి బృందంలో ఒక ప్రిసైడింగ్ అధికారి, ఒక సహాయ ప్రిసైడింగ్ అధికారి, ఇతర పోలింగ్ సిబ్బంది ఉంటారని తెలిపారు.

మిగతా 2లో

## భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి 50,000 ఓట్ల మెజార్టీతో గెలవడం ఖాయం

### చామల డింపుల్ రెడ్డి







తుర్కయంజాలు, మేజర్ న్యూస్, (ఏప్రిల్ 27): పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా శనివారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం పరిధిలోని తుర్కయంజాల్ మున్సిపాలిటీ 19వ వార్డులో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి సామల కిరణ్ కుమార్ రెడ్డి సతీమణి చామల డింవుల్ రెడ్డి పల్ కాలనీలను సందర్శించారు. అనంతరం కాలనీ వాసులతో సమావేశం నిర్వహించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డింవుల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ కథ ముగిసిందని, రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అత్యధిక సీట్లు గెలవడంతో పాటు రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమన్నారు.భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి 50,000 ఓట్ల మెజార్టీతో గెలిచి తీరుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్త కురుమ మంగమ్మ శివకుమార్, స్థానిక కౌన్సిలర్ నారని కవిత శేఖర్ గౌడ్, కౌన్సిలర్ కాకుమాను సునీల్, నాయకులు దాసరి సుధాకర్ రెడ్డి, కుంట గోపాల్ రెడ్డి, మర్రి మహేందర్ రెడ్డి, కాలనీల అధ్యక్షులు తిరుమల్ రెడ్డి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మానవతా దృక్పథంతో
# వైద్యసేవలు అందించాలి



మొదటిపేజీ తరువాయి...

### విజయ్ చంద్ర ఆసుపత్రిని ప్రారంభించిన అందెల

శనివారం మహేశ్వరం మండంలోని మాన్సాన్ పల్లి ఎక్స్ రోడ్డులో విజయ్ చంద్ర ఆసుపత్రిని బొజ్జం విజయచంద్ర,డాక్టర్ బొజ్జం ప్రవీణ్,డాక్టర్ కొర్ర సవంత్రిలతో కలసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం గౌడ్, కుండె వెంకటేష్,మాసారం చంద్రయ్యగౌడ్,పెండ్యాల యాదయ్యగౌడ్, నంధీశ్వర్, జైపాల్‌రెడ్డి,భరత్ రాజు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి విభేదాలకు తావులేదు : చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ భీమ్ భరత్




శంకర్పల్లి మేజర్ న్యూస్( ఏప్రిల్ 28) కాంగ్రెస్ పార్టీలో నాయకులు మధ్య విభేదాలు కేవలం చిన్న సమన్వయ లోపాలే అని చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీమ్ భరత్, పిసిసి కార్యదర్శి ఉదయ్ మోహన్ రెడ్డి లు అన్నారు. పార్టీపై అసంతృప్తిగా ఉన్న నాయకులను తానే స్వయంగా కలిసి బుజ్జగించిన అనంతరం, రాష్ట్ర పొల్యూషన్ బోర్డు సభ్యుడు సత్యనారాయణ రెడ్డితో కలిసి శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం రోజున శంకరపల్లి లో కాంగ్రెస్ నాయకుల మధ్య చిన్న సమన్వయ లోపంతోనే ప్రెస్ మీట్ పెట్టడం జరిగిందని, పార్టీలో చిన్న చిన్న విభేదాలు ఉండడం సహజమని ఆయన అన్నారు. సముద్రం లాంటి కాంగ్రెస్ పార్టీలో ఇలాంటివి ఈ టి కప్పులో తుఫాన్ లాంటివని, కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి విభేదాలకు తావు ఉండదని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చిన్న చిన్న వేదాలుంటే సమరసంగా పరిష్కరించుకుంటామని ఆయన తెలిపారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ తగిన గుర్తింవు ఇస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలకు వచ్చే ఇతర పార్టీల నాయకులు ముందుగా సీనియర్ నాయకులను సంప్రదించాకే, పార్టీలోకి వస్తారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులకు ఎప్పుడు తగిన ప్రాధాన్యత ఉంటుందని ఆయన అన్నారు. నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి చేవెళ్ల ఎంపీగా రంజిత్ రెడ్డిని గెలిపించాలని, పార్టీలోకి వచ్చే ప్రతి ఒక్కరిని కలువుకొని పార్టీ విజయానికి దోహదపడాలని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నసరుద్దీన్, కార్యదర్శి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ చిన్నచిన్న తప్పిదాల వలన గురువారం పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించామని, చేవెళ్ల పార్టీ ఇంచార్జ్ భీమ్ భరత్ ఆధ్వర్యంలో పార్టీలోకి వచ్చే అందర్నీ కలువుకుపోయి ఎంపీ రంజిత్ రెడ్డి విజయానికి కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి, సీనియర్ నాయకుడు వెంకటరెడ్డి, కౌన్సిలర్ శ్రీనాథ్ గౌడ్, నాయకులు ప్రశాంత్, సుభాన్ రెడ్డి, విష్ణువర్ధన్, రంగారెడ్డి, నరసింహారెడ్డి, రాజు రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజు గౌడ్, నరసింహులు గౌడ్, రాములు, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో కమ్యునల్ పార్టీ అంటే కాంగ్రెస్ పార్టీనే : కొండా



**మొదటిపేజీ తరువాయి...** బీజేపీ నాయకులు, కార్యకర్తలంటే ఎంత అంకిత భావంతో పనిచేస్తారో దేశంలో అందరికీ తెలుసున్నారు. నేడు నరేంద్ర మోదీకి ఎవరూ పోటీలేరు ఇండీ కూటమి కూలిపోతుంది ఆకూటమి అధినేత కాంగ్రెస్ నాయకుడే రాహుల్ వాయనడ్‌కు పారిపోయాడన్నారు. నేడు దేశలో కమ్యునల్ పార్టీ ఏదైనా వుందంటే అది కాగ్రెస్ పార్టీ మాత్రమేనని అన్నారు. మత రాజకీయ్యాలు చేస్తు దేశాని విడగొడుతుంది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని అన్నారు. ఇక్కడ చేవెళ్లో నాల్గు లక్షల మైనార్టీ ఓట్లున్నాయి వాటితో మేము గెలువ బోతున్నామని కాంగ్రెస్ అభ్యర్థి అంటున్నారని అన్నారు. మేము మీలాగ కోడిగ్లు, కోళ్లదాణ, భూకబ్జాలు చేయలేదు కేవలం పేదలకు సేమాత్రమే చేస్తున్నామన్నారు. కరోనాలో మేము ఎక్కడ పండుకున్నావని అడిన వారికి చేవేళ్ల ప్రజలనడుగు తెలుస్తుదన్నారు. నేను ఎంపీగా వున్నప్పుడు చేసింది ప్రజలకు చెప్పినాం మరి మీరు వున్నప్పుడు ఎన్ని ఇళ్లు చేవెళ్ల పార్లమెంటులో పేదలకు కట్టిచ్చారో లెక్కలు చెప్పాలన్నారు. మైనార్టీ ఓటు బ్యాంకు పేరుతో విడగొట్టే రాజకీయ్యం కాంగ్రెస్ పార్టీ చేస్తుందన్నారు. ముస్లిం ఓట్లను పోలరైజ్ చేసింది కాంగ్రెస్ మాత్రమే నేడు ఎంఐఎం కంటే ఎక్కువ శాతం ముస్లిం ఓట్లు కాంగ్రెస్‌కు రావడం ఎంటని ప్రశ్నించారు. అసద్‌కు యాభై శాతం ముస్లింలుంటే కాంగ్రెస్‌కు తొంభై శాతం ముస్లింలు పోలరైజ్ అయ్యారని అన్నారు ఈ సారి మిగతా వర్గాల ప్రజలు మేల్కొన్నారన్నారు. సీఏఏ, ఎన్నార్సీ లాంటి చట్టాలను విషపూరిత ప్రచారాలతో కాంగ్రెస్ వ్యతికిస్తోంది దీనికి కారణం మైనార్టీ రాజకీయ్యాలే నని అన్నారు. మతపరమైన రిజర్వేషన్లు తెచ్చి ధేశంలో వున్న బీసీ రిజర్వేషన్లకు కోత పెడతారంట ఇది కాంగ్రెస్ రాజకీయమన్నారు. ఎట్టి పరిస్థితులో మతపరమైన రిజర్వేన్లను దేశంలో రాన్విమన్నారు. నేడు విషపు కాంగ్రెస్ పార్టీని ఓడించాలంటే బీజేపీ కార్యకర్తలు భూతు స్థాయిలో కట్టర్‌గా పనిచేసి భారీ మెజార్టీతో చేవెళ్లో బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ యువ మోర్చా నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## రెండో విడత ర్యాండమైజేషన్ పూర్తి



**మొదటిపేజీ తరువాయి...** ప్రత్యేక సాఫ్ట్ వేర్ ద్వారా సిబ్బందిని కేటాయించామని తెలిపారు. మేడ్చల్, మల్కాజ్గిరి, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, ఉప్పల్ నియోజకవర్గాలకు ప్రిసైడింగ్ ఆఫీసర్ లు,అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్ల ను,ఇతర పోలింగ్ సిబ్బందిని కలిపి మొత్తం 2425 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి 12,230 మందిని రెండవ విడత ర్యాండమైజేషన్ ద్వారా ఎంపిక చేయడం జరిగిందని ఎన్నికల అధికారి గౌతమ్ తెలిపారు. 2425 పోలింగ్ కేంద్రాలకు పారదర్శకంగా ఎన్ఐసి సాఫ్ట్ వెర్ వినియోగిస్తూ ఆన్లైన్ లో ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగింది. ఐదు నియోజక వర్గాలకు గాను 2861 టీమ్స్ ఉన్నాయని తెలిపారు. పోలింగ్ సిబ్బందికి రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు.విధులపై వీరికి త్వరలో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని ఆయనపేర్కొన్నారు. ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లుచేపడుతున్నామని తెలిపారు. అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. మూడో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియలో పోలింగ్ సిబ్బందిని బూత్ల వారీగా కేటాయిస్తామన్నారుఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు అభిషేక్ అగస్త్య, విజయేందర్ రెడ్డి, డి ఆర్ ఓ హరిప్రియ, డి ఈఓ విజయ కుమారి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## చేవెళ్ల ఎంపీగా రంజిత్ రెడ్డి విజయం ఎవరు ఆపలేరు

### కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్



శంకర్పల్లి మేజర్ న్యూస్( ఏప్రిల్ 28)రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల ఎంపీగా రంజిత్ రెడ్డి విజయాన్ని ఎవరు ఆపలేరని చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీమ్ భరత్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని కొండకల్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. 6 గ్యారెంటీలను వివరిస్తూ, కాంగ్రెస్ పార్టీకి ప్రతి ఒక్కరు ఓటేయాలని ప్రజలను కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈసారి తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఎలా ఆదరించారో, పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. చేవెళ్ల పార్లమెంట్ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ దక్కించుకుంటుందని ఆయన అన్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలు కష్టపడి ఎంపీ రంజిత్ రెడ్డిని గెలిపించాలని, అందరూ కలిసికట్టుగా పార్టీ విజయానికి దోహదపడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు సభ్యులు సత్యనారాయణరెడ్డి, పిసిసి కార్యదర్శి ఉదయ మోహన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు ప్రకాష్ గుప్తా, జూనియర్ నాయకులు వెంకటరెడ్డి, వెంకటరామిరెడ్డి, ప్రవీణ్ కుమార్, మాజీ సర్పంచ్ కాశీనాథ్ గౌడ్, శ్రీనాథ్ గౌడ్, అనంతరెడ్డి, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ సిబ్బందికి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

మొదటిపేజీ తరువాయి...

ఈ సందర్భంగా మైక్రో అబ్జర్వర్ల ర్యాండమైజేషన్ ప్రక్రియను కూడా పూర్తి చేశారు. ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియలో రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# జోరు పెంచిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం

## లోక్ సభ ఎన్నికలలో ప్రచారంలో ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి



యాలాల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 27): మండల పరిధిలోని గ్రామలలో కోకట్, పగిడ్యాల్ ముద్దాయి పేట్, దేవనూర్‌యాలాల్, దేవనూర్, బెన్నూర్, జుంటుపల్లి, తిమ్మాయి పల్లి శనివారం లోక్ సభ ఎన్నికల ప్రచార పర్వంలో హస్తం జోరు పెుదలైంది. స్ట్రీట్ కార్నర్ సభాలతో అందరిని ఆకర్షించింది.పార్లమెంట్ ఎన్నికల ప్రచారం ఉత్సహంగా కొనసాగింది. తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డితో పాటు పార్టీ నేతలు, కార్యకర్తలతో కలిసి గ్రామాలలో ర్యాలీలు స్ట్రీట్ కార్నర్ సభలలో మహిళలు ఉస్తావంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ... గత ప్రభుత్వం కోకట్ గ్రామంలో ఇండ్ల పట్టాలు గత ప్రభుత్వం మర్చిపోయింది అన్నారు. ఎన్నికలు అయిన తర్వాత రైతులకు పట్టాలిచ్చి ఇల్లు కట్టించే బాధ్యత నాది అన్నారు. గ్రామంలో ముఖ్యంగా నీటి సమస్య ఎక్కువ ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చిన గ్రామస్తులు అనంతరం బీజేపీ మతం పేరుతో, గుడిల పేరుతో రాజకీయాలు చేస్తోందన్నారు.వాటి పేరు చెప్పి ఓట్లు అడిగే పార్టీలను నమ్మరాదన్నారు.బీజేపీ ప్రభుత్వంలో నిరుద్యోగం పెరిగిందని.పెద్దరికం పెరిగిందని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నామన్నారు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. ఆరోగ్య శ్రీ, 200 యూనిట్లు ఉచిత కరెంటు, ఆగస్టు15 రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. మన పక్క నియోజవర్గం కొడంగల్ తాండూర్ రూపు రేఖలు మార్చేందుకు అనుకూలంగా ఉన్నందున యాలాల్ మండలంలో అత్యధిక మెజార్టీతో రంజిత్ రెడ్డిని గెలిపించాలని అన్నారు,పార్లమెంట్ ఎన్నికల్లో రంజిత్ రెడ్డిని గెలిపించాలన్నారు. రంజిత్ రెడ్డి గెలిస్తే ఆయన తోడుతో ఐదేండ్లు తాండూరు అభివృద్ధికి రెట్టింపు ఉత్సహంతో పనిచేస్తామని అన్నారు. అంతకుముందు యాలాల మండలం నుంచి ఎమ్మెల్యేగా తన గెలుపులో కీలక పాత్ర పోషించిందని, ఇక్కడి ప్రజల సహకారం మరువలేదని. వారికి అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో యాలాల సొసైటీ చైర్మన్ సురేందర్ రెడ్డి, జిల్లా కోఆప్షన్ సంఘం అక్బర్ బాబా,ఓబిసి రాష్ట్ర కన్వీనర్ సునీత సంపత్,మాజీ ఎంపీపీ కారణం పురుషోత్తం రావు,మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెన్నారం అనిల్ కుమార్, యాలాల్ పేరి రాజేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సిరెడ్డి, మాజీ సర్పంచ్ భీమప్ప,కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు భీమప్ప హన్మంత్ ముదిరాజ్, మైపాల్ కొకట్ మహిళా నాయకురాలు రాణి,రాజు గౌడ్,నాగప్ప రాములు, దేవనూర్ పెద్దపులి కాశీం,పరమేష్,శ్రీనివాస్ గౌడ్, రవి గౌడ్,తదితరులు నాయకులు పాల్గొన్నారు.



# బిజెపిలో చేరిన పెద్దిమడుగు మాజీ సర్పంచ్ బుచ్చిరెడ్డి



బీజేపిలో చేరుతున్న మాజీ సర్పంచ్ బుచ్చిరెడ్డి

వికారాబాద్ మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 27): వికారాబాద్ నియోజకవర్గంలో 40 వేల భారీ మెజార్టీతో కొండ విశ్వేశ్వర్ రెడ్డి ఘన విజయం పక్క అని వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్ వడ్ల నందు అన్నారు.వికారాబాద్ మండల పరిధిలోని సిద్దలూరు, కొటాలగూడ, వీరంపల్లి, పాతూరు, కామారెడ్డి గూడ, గొట్టిముక్కుల, ద్యాచారం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. సందర్భంగా నియోజకవర్గ కోఆర్డినేటర్ వడ్ల నందు మాట్లాడుతూ... బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి పనులు చూసి ఇతర పార్టీల నాయకులు ఆకర్షితులవుతున్నారన్నారు. మచ్చలేని నాయకుడిగా ఎదిగిన ఆయన గెలిస్తే నియోజకవర్గ మరింతగా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. బిజెపికి వస్తున్న ఆదరణ చూసి ఇతర పార్టీల నాయకులు ఏం చేయాలో తోచడం లేదని ఇంతవరకు వారు ఏం చేయాలో తోచడం లేదని తెలిపారు. గ్రామాలకు వెళితే ఇతర పార్టీ నాయకులను తరిమికొట్టే పరిస్థితి ఎలా ఉందన్నారు. అనంతరం పెల్లిమడుగు మాజీ సర్పంచ్ బుచ్చిరెడ్డి బీజేపిలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గోపాల్ రెడ్డి, ఇన్చార్జి సత్యనారాయణ రెడ్డి, నాయకులు చరణ్ రెడ్డి, మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి



నూతన వదువరులను ఆశీర్వదిస్తున్నదృశ్యం

యాలాల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 27): మండల పరిధిలోని ముద్దాయిపేటలో బీఆర్ఎస్ కార్యకర్త జెట్టెగాళ్ళ వెంకటయ్య గౌడ్ కూతురు అఖిల పెళ్లికి మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. పెళ్లికి వచ్చిన కార్యకర్తలు అందరితో సరదాగా మాట్లాడి కార్యకర్తలు అందరితో కాసేపు ముచ్చటించారు. ఎమ్మెల్యే వచ్చి తన కూతుర్ని ఆశీర్వదించడం పట్ల వెంకటయ్య గౌడ్ కుటుంబ సభ్యుల తో పాటు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీనివాస్ గౌడ్,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, రాఘుపూర్ వెంకటయ్య, తిమ్మాయిపల్లి కృష్ణ కుమార్, ఎంపీటీసీ విజయ్ కుమార్, ముద్దాయిపేట మాజీ సర్పంచ్ క్రిష్ణయ్య గౌడ్, సీనియర్ నాయకుల రాజప్ప, డాక్టర్ జహీర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించాలి



సమావేశంలో పాల్గొన్న అధికారులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 27): ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలని సాధారణ పరిశీలకులు డాక్టర్: ఎంఎస్ ప్రియాంక శుక్లా నోడల్ అధికార్లకు, పోలీస్ అధికారులకు సూచించారు. శనివారం రోజున కలెక్టరేట్‌లోని కలెక్టర్ విసిహాల్ లో జరిగిన సమావేశంలో పోలీస్ పరిశీలకులు డాక్టర్: రామేశ్వర్ సింగ్, వ్యయ పరిశీలకులు మనోజ్ అలోయిస్ లక్రా, ధృవ్ భోళా జిల్లా ఎన్నికల అధికారి గౌతం ఎన్నికల పోలింగ్ సరళి గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశీలకులకు వివరించారు. పోలీస్ అధికారులు, ఏఆర్ఓలు, నోడల్ అధికారులు ఈ సమావేశం పాల్గొన్నారు. మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం లో స్వేచ్ఛగా శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు కృషి చేస్తున్నారని అన్నారు. ఎస్ ఎస్ టి , ఎఫ్ ఎస్ టి,విఎస్‌టి, అకౌంటింగ్ టీం, ఎంఎంసి, ఎక్సైజ్ సభ్యులు సమర్ధవంతంగా భాద్యతలు నిర్వహించాలని సాధారణ పరిశీలకులు ఆదేశించారు. ఎఫ్ఎస్‌టి, ఎస్ ఎస్‌టి,వివిటి, విఎస్‌టి, ఎంసిఎంసి, ఎంఎసిఎంసి, నోడల్ అధికారులు సమన్వయము చేసుకుంటూ పని చేస్తున్నారని ఎన్నికల అధికారి, గౌతమ్ తెలిపారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో మొత్తం 37,79,596 ఓటర్లు ఉన్నారని, జిల్లాలో ఫ్లైయింగ్ స్క్వాడ్ టీములు 24 /7 పర్యవేక్షణ చేస్తుంటారని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రాజకీయ పార్టీలు అభ్యర్థులు చేసే ప్రతీ ఖర్చును ఎప్పటికప్పుడు నమోదు చెయ్యాలని అధికారులకు ఆదేశించారు. డిసీపి పద్మ పోలీస్ అబ్జర్వర్ కి వివరిస్తూ.. ఎన్నికల విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బందికి ఇప్పటికే బ్రీఫింగ్ ఇవ్వడం జరిగింది అన్నారు. ఎన్నికల కుపోలీస్ యంత్రంగం సిద్ధంగా ఉందన్నారు . ఎన్నికలకు సంబంధించి గుర్తించిన రూట్లో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరిగిందని, సరిహద్దు చెక్ పోస్టులలో ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో పూర్తి నిఘాతో నిరంతరం తనిఖీ లు చేపడుతున్నామని అన్నారు. పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని , తనికీలు ముమ్మరంగా చేయడం జరిగిందన్నారు. ఎం ఎం సి కమిటీ ద్వారా చెల్లింపుల వార్తలను గుర్తించడం ప్రచురణ ముందస్తు అనుమతులు లేకుండా ప్రకటనలను ప్రచారం చెయ్యడం, సంబంధిత అభ్యర్థి ప్రచార వ్యయంలో వాటిని లెక్కించడం, సోషల్ మీడియాలో అభ్యర్థులు రాజకీయ పార్టీ ప్రకటనల వంటివి సకాలంలో ఆమోదిస్తూ, మంజూరు చెయ్యాలని సూచించారు. పోలింగ్ స్టేషన్ పరిధిలో ఓటర్ స్లిప్పులను ఓటర్లందరికి పంపిణి జరిగేలా చూడాలన్నారు. ఎన్నికల నియమ నిబంధనలను ఉల్లంఘించడంపై సమర్ధవంతమైన చర్య తీసుకోడానికి సాధారణ ప్రజలు సి " విజిల్ యాప్ ను ఉపయోగించవచ్చని తెలిపారు. ఈ యాప్ మోడల్ కోడ్ అఫ్ కండక్ట్‌కి సంబంధించిన ఫిర్యాదులను కేవలం 100 నిమిషాలలో పరిష్కరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అభిలాష్ అభినవ్, డి సీ పి,నిఖిత పంత్, డి సీ పి పద్మ, అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య, విజేందర్ రెడ్డి, డి ఆర్ ఓ హరిప్రియ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

## కొడంగల్ ఎస్ఐ భరత్‌రెడ్డి

కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 27): ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు ఉంటాయని కొడంగల్ ఎస్ఐ భరత్‌రెడ్డి హెచ్చరించారు. శనివారం రాత్రి అంబేడ్కర్ చౌరస్తాలో వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్తే క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు వాహనాలను సీజ్ చేయనున్నట్లు తెలిపారు. ద్విచక్రవాహనాలపై వెళ్లే వారు హెల్మెట్‌ను తప్పనిసరిగా ధరించాలని సూచించారు. రోడ్డుపై ప్రయాణించే సమయంలో వాహనాలకు సంబంధించిన అన్నీ పత్రాలను కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలను నడిపితే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శివరాములుగౌడ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ భరత్‌రెడ్డి

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన శరత్ కుమార్ రెడ్డి



దోమ, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 27): దోమ మండల పరిధిలో ని మోత్కూర్ గ్రామ అనుబంధంగా ఉన్న చెంచు కాలనీలో నిరుపేద కుటుంబానికి చెందిన కుక్కల అంజిలయ్య శుక్రవారం రోజు అకాల మరణం చెందారు. ఈ విషయం తెలుసుకొని శనివారం కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి భౌతిక దేహానికి నివాళులు తెలిపి కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల కోసం ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో లింగయ్య,జమీల్, వెంకటయ్య,శ్రీనివాస్, తాజుద్దీన్,కుటుంబ సభ్యులు,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య

ఆదివారం
28 ఏప్రిల్ 2024

# కళ్యాణం కమనీయం - శ్రీ లక్ష్మీనారాయణ స్వామి కళ్యాణ మహోత్సవము









తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 27) : మండల పరిదిలోని వెంకటాపురం గ్రామంలో కొలువైన శ్రీ లక్ష్మీనారాయణ స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం శ్రీ లక్ష్మీనారాయణ స్వామి కళ్యాణ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళ్యాణోత్సవంలో భాగంగా ఆలయ ప్రాంగణంలో పచ్చని పందిల్లు, రంగు రంగుల విధ్యుత్ ద్వీపాలు ఏర్పాటు చేశారు. స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఆలయం నుండి డోకూరి ప్రభాకర్‌రెడ్డి దంపతులు, ఆలయ చైర్మెన్ శేఖర్‌గౌడ్ దంపతులు పట్టు వస్త్రాలు ధరించి కళ్యాణ మంటపానికి తీసుకువచ్చారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు నరసింహ శర్మ వేదమంత్రాలు, మేళతాళాలతో స్వామివారి కల్యాణాన్ని ఘనంగా జరిపించారు. కళ్యాణాన్ని తిలకించడానికి గ్రామంలోని మహిళలు, భక్తులతో పాటు వివిధ గ్రామాలనుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కళ్యాణం తిలకించి స్వామి వారిని దర్శించుకున్నారు. కళ్యాణోత్సవానికి హాజరైన అతిధులను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలతో సత్కరించారు. సాయంత్రం స్వామివారికి పల్లకి సేవ నిర్వహించి, బండ్లు తిప్పుట కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామానికి చెందిన గోసుల సౌమ్య శేఖర్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ శేఖర్ గౌడ్, వైస్ చైర్మన్ అంజన్ రెడ్డి, మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్, బుసిరెడ్డి రఘుమారెడ్డి, మొగిలి శెట్టి జగన్, దశరథం, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్ రెడ్డి, శతాబ్ది టౌన్ షిప్ చైర్మన్ కాసు శ్రీనివాస్ రెడ్డి, శ్రీనావాసామూర్తి, వెంకట్‌రెడ్డి, రాఘువేందర్ రెడ్డి, చంద్రశేఖర్, ఆంజనేయులు, లక్ష్మారెడ్డి, అంజయ్య, రాము, లక్ష్మయ్య, శేఖర్, రాఘువేందర్, రాములు, సత్తయ్య, కృష్ణయ్య, మహేష్, రాజు తదితరులు ఉన్నారు.

# జ్ఞానేశ్వర్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

### మీర్‌పేట్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డితో పాటు పలువురు నేతలు



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 27): చేవెళ్ల భారత రాష్ట్ర సమితి అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ కు మద్దతుగా శనివారం ఉదయం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్వాగత గ్రాండ్ చౌరస్తాలో బి ఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ఇంటింటి ప్రచారం కొనసాగించారు. మహేశ్వరం నియోజకవర్గం లోని మీర్పేట మున్సిపల్ కార్పొరేషన్ బి ఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని శనివారం పార్టీ జెండాను ఎగరవేసిన అనంతరం చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ కు మద్దతుగా మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ఆదేశానుసారంగా జిల్లల గూడ గ్రామంలో డప్పు వాయిద్యాలతో ఇంటింటికి తిరిగి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. భారీ సంఖ్యలో పాల్గొన్న పార్టీ శ్రేణులు అభిమానులు కార్యకర్తలు ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ఎం దుర్గా దీప్ లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి, కార్పొరేటర్లు బొక్క రాజేందర్రెడ్డి, సిద్దాల లావణ్య బీరప్ప, ధనలక్ష్మి రాజకుమార్, మమతా ప్రవీణ్, మేకల విజయలక్ష్మి రవీందర్ రెడ్డి, సిద్దాల పద్మ అంజయ్య, కోఆప్షన్ సభ్యులు జంగయ్య గౌడ్, స్నేహలత, వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూమేష్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు బూత్ కమిటీ సభ్యులు, బి ఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుడు యూత్ వింగ్ అధ్యక్షులు నాగరాజు, మహిళా అధ్యక్షురాలు సునీత బాలరాజ్ నాయకురాళ్ళు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీ రోడ్డుషోని విజయవంతం చేయాలి : డా. ప్రేంరాజ్



శంషాబాద్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 27) : రాజేంద్రనగర్ నియోజక వర్గంలో జరుగనున్న భారతీయ జనతాపార్టీ చేవెళ్ల అబ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి చేయనున్న రోడ్డు షోను బీజేపీ నాయకులు కార్యకర్తలు వివిద మోర్చాల నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా:ప్రేంరాజ్ యాదవ్ పత్రికా సమావేశంలో తెలిపారు. నరేంద్ర మోదీ చేపడుతున్న పథకాలు బీజేపీ ప్రభూత్వం తీసుకుంటున్న దేశ ప్రయోజన కరమైన నిర్ణయాలను ప్రజలోకి విత్రృత స్థాయిలో తీసుకెళ్లి బీజేపీ అభ్యర్ధిని గెలిపించుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అందుకు ప్రతీ ఒక్కరు పనిచేయ్యాలని అన్నారు.

# గంధంగూడ కొత్త చెరువును కాపాడాలి

### కాంగ్రెస్ పార్టీ నాయకులు దుడ్డు ఆకాష్, భోగాల శ్రీకాంత్‌లు



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 27) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని గంధంగూడ కొత్త చెరువును కాపాడాలని కాంగ్రెస్ పార్టీ నాయ కులు దుడ్డు ఆకాష్, భోగాల శ్రీకాంత్‌లు అన్నారు. శనివారం గండిపేట్ మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ.. బీజేఎంసీ పరిధిలోని గంధంగూడ గ్రామంలో సర్వే నెంబర్ 66 లో 4. 16 ఎకరాల విస్తీర్ణంలో కొత్త చెరువు ఉందని తెలిపారు. ఈ చెరువు చుట్టూ ఆక్రమణలకు గురైందని వెల్లడించారు. తాజాగా కొంతమంది కొత్త చెరువులో మట్టిని పోసి చెరువును పూర్తి స్థాయిలో పూడ్చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా చెరువులు, కుంటలు కబ్జాదారుల ధన దాహానికి అంతరించిపోతున్నాయని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. కబ్జా చెరల నుంచి చెరువును కాపాడాలని తహశీల్దార్‌ను కోరామని ఆయన వెంటనే స్పందించి కొత్త చెరువును రక్షిస్తామని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు.

# కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

### -చేవెళ్లలో గడ్డం రంజిత్‌రెడ్డి గెలుపు ఖాయం -బండారు ఆగిరెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 27) ః కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్‌పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డికి మద్దతుగా మండలం చన్‌వెళ్లి, ఇక్కారెడ్డిగూడ ప్రచారం చేపట్టి చేతి గుర్తుకు ఓటు వేయాలని వేడుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి గెలుపు ఖాయమన్నారు. నిత్యం ప్రజలతో మమేకమై ప్రజాసమస్యలను పరిస్కరిస్తూ ఆపదలో ఉన్నవారికి నేను ఉన్నానని భరోసా ఇచ్చే ప్రజానేత రంజిత్‌రెడ్డి అని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని చేవెళ్ల అభివృద్ధి రంజిత్‌రెడ్డితోనే సాధ్యమన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు రంజిత్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న 6గ్యారంటి పథకాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ దవల్గారి గోపాల్‌రెడ్డి, పడాల ప్రభాకర్, మాజీ ఎంపీటీసీ పెంటయ్యగౌడ్, మండల కార్యదర్శి గోపాల్‌యాదవ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్, అత్తెల్లి రవీందర్‌రెడ్డి, మున్నూర్ జనార్ధన్ తదితరులు ఉన్నారు.

## ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సన్మానం



కందుకూరు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 27): ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు తాజా,మాజీ సర్పంచ్ యాలాల శ్రీనివాస్ శాలువాతో సన్మానించి అభినందించారు. మండలం బాచుపల్లి గ్రామానికి చెందిన విద్యార్థినులు ప్రకటించిన ఇంటర్ మొదటి సంవత్సరనీ, రెండవ సంవత్సరనీ ఫలితాలలో నేదునూరు మోడల్ కాలేజీ నందు ఎంపీసీ విభాగంలో కాలేజీ టాపర్ గా పోలా తేజశ్విని, ఇంటర్ ఫస్టియర్(421)మార్కులు, అనే గౌని శృతి ఎంపీసీ విభాగంలో రెండవ సంవత్సరనీలో కాలేజీ టాపర్ గా (968) మార్కులతో ఉత్తమ ఫలితాలు సాధించడం జరిగిందని తెలిపారు. సందర్భంగా ఉత్తమ ప్రతిభ సాధించిన విద్యార్థులకు శుక్రవారం గ్రామ తాజా మాజీ సర్పంచ్ యాలాల శ్రీనివాస్ శాలువాతో సత్కారించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉన్నత చదువులు చదివి తల్లి తండ్రులకి గ్రామానికి మంచిపేరు తేవాలని ఉన్నత స్థాయిలో ఉండాలని పేర్కొన్నారు.విద్యార్థులకు 5000 రూపాయలు ప్రైజ్ మని అందించారు. ఈ కార్యక్రమం లో మాజీ ఉప సర్పంచ్ కొంతం ప్రేమలత బాల్ రెడ్డి, మహిళా సంఘాల లీడర్స్ తుమ్మ లుషమ్మ, మరియాద జయమ్మ,గ్రామ పెద్దలు నగేష్ గౌడ్, పోలా చంద్రశేఖర్ గుప్తా, దేవోజు విష్ణు మూర్తి చారి,రాజమణి మోడల్ స్కూల్ టీచర్ హరీష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ మేయర్ పారిజాతకు ఆహ్వానం



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 27): జూలై నెల రెండో తేదీ నుండి నాలుగో తేదీ వరకు ఇండోనేషియాలోని జకర్తాలో జరిగే యునైటెడ్ నేషన్స్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకానమిక్ అండ్ సోషల్ అఫైర్స్ తరపున మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పారిజాత నర్సింహారెడ్డికి ఆహ్వానం అందింది. ఈ మేరకు ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ ప్రతినిధులు ఆ సమస్త టెక్నికల్ డైరెక్టర్ పాశీం తివారి, రీజనల్ డైరెక్టర్ వి. చలపతిరావు తదితరులు ఆహ్వానం అందజేశారు.

# తెలంగాణ ఆత్మ గౌరవానికి ప్రతీక గులాబీ జెండా

**● తెలంగాణ సాధనే ధ్యేయంగా ఆవిర్భవించిన టీఆర్ఎస్ పార్టీ ● పీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, నగర బి ఆర్ ఎస్ అధ్యక్షుడు బండారి రవీందర్**



పార్టీ జెండాను ఎగురవేస్తున్న దృశ్యం

మేడిపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 27): గులాబీ జెండా తెలంగాణ ఆత్మ గౌరవానికి ప్రతీక అని పీర్జాదిగూడ నగర మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు బండారి రవీందర్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని నగరంలోని పలు డివిజన్లలో శనివారం జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించి సంబురంగా వేడుకలు జరిపారు. అనంతరం పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా పార్టీ మల్కాజిగిరి అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 23 ఏండ్ల క్రితం ఉద్యమ నేత కేసీఆర్ నేతృత్వంలో ప్రత్యేక తెలంగాణ సాధనే ప్రధాన ధ్యేయంగా ఆవిర్భవించిన టీఆర్ఎస్ పార్టీ స్వరాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చడమే గాకుండా బంగారు తెలంగాణ నిర్మాణం కోసం అవిశ్రాంతంగా శ్రమించిందన్నారు. నిరంతరం కరువు, కాటకాలు, క్షామంతో తల్లడిల్లిపోయి గుగ్గెడు నీళ్ళు దొరకని దుర్భర పరిస్థితుల్లో రాష్ట్ర రథసారధిగా పాలనా పగ్గాలు చేపట్టిన తెలంగాణ జాతిపిత కేసీఆర్ కఠోర దీక్షతో తాగు, సాగు నీటిని అందించి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసిన దార్శనికుడు, అపరభగీరథుడ న్నారు. నాడు కరెంటు సరఫరా సరిగా లేక అందకారంలో మగ్గి అతలాకుతలమైన తెలంగాణలో వెలుగులు విరజిమ్మేలు నాణ్యమైన, నిరంతర కరెంటు అందించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. పదేళ్ళ పాలనలో యావత్ దేశం అబ్బురపడేలా ఎన్నో సంక్షేమ పథకాలు, అద్భుతమైన ప్రగతి ఫలాలు అందించారన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి ఎన్నో విజయాలు సాదించిందన్నారు. టీఆర్ఎస్ పరిణతి చెంది కాల క్రమంలో బీఆర్ఎస్ మార్పు చెందిందని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీ రైతులు, శ్రామికులు, కర్షకులు, పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి, సంక్షేమం కోసం పాటుపడుతూనే ఉంటుందని స్పష్టం చేశారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు అలవికాని దొంగ హామీలు ఇస్తూ ప్రజలను మోసం చేస్తున్నాయని విమర్శించారు. మోసపూరిత ఆ పార్టీలకు ఓటుతో బుద్ధి చెప్పి బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్లు కొల్లూరు మహేష్, కౌడె పోచయ్య, పార్టీ మహిళ విభాగం అధ్యక్షురాలు నిర్మల, నాయకులు ఏనుగు మనోరంజన్ రెడ్డి, శ్యామల సాయిలు, జావీద్ ఖాన్, జగన్, ప్రశాంత్ కుమార్, మల్లం వెంకటేష్ గౌడ్, బండారి మల్లేష్, వెంకటేష్ గౌడ్, పన్నాబాయ్ (బీ.ఎన్. ప్రసాద్) జిలానీ పాష, ఆయా డివిజన్ల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

**● ఎన్నికల ప్రచారంలో జోరు పెంచిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ● డిసిసి ఉపాధ్యక్షులు కడుమూరు ఆనందం, సొసైటీ చైర్మన్ సతీష్ రెడ్డి**

పూడూరు మేజర్ న్యూస్ (ఎప్రిల్ 27):
అన్ని వర్గాల ప్రజలకు మేలు జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని డిసిసి ఉపాధ్యక్షులు కడుమూరు ఆనందం సొసైటీ చైర్మన్ సతీష్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని అంగడిచటం పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సోమనుగుర్తి గ్రామంలో డిసిసి ఉపాధ్యక్షులు పెంటయ్య ఆధ్వర్యంలో చేవెళ్ల పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థికి మద్దతుగా ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజా పాలన ఆరు గ్యారంటీలతో సీఎం రేవంత్ రెడ్డి పేద ప్రజలకు భరోసా కల్పించారని అన్నారు. త్వరలోనే రైతులకు రెండు లక్షల రుణమాఫీతో పాటు అన్ని వర్గాల ప్రజలసంక్షేమానికి పెద్దపీట వేస్తామని అన్నారు. పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ షకీల్, మాజీ ఉపసర్పంచ్ రవి, సొసైటీ డైరెక్టర్ చెన్నయ్య, సీనియర్ నాయకులు అమరేందర్, అంజయ్య అబ్బాస్ ఖాన్, యువ నాయకులు నరేష్, సురేందర్, సుభాష్, శేఖర్, మహిళలు.. సోమన్గుర్తి గ్రామంలో ఎంపీటీసీ సిరిదేవికా శివారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్ సీనియర్ నాయకులు రామన్న, రఘురామిరెడ్డి, విశ్వనాథం, సుభాష్ రెడ్డి, పెద్ద నారాయణ కాటం రామచంద్రయ్య, చిన్న నారాయణ, అంబటి రాజు, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు మోయిన్,పాషా తదితరులు పాల్గొన్నారు.





# తాండూరులో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన రంజీత్ రెడ్డి సతీమణి సీతాదేవి

**కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు మేలు : సీతాదేవి వెల్లడి**

తాండూరు మేజర్ న్యూస్ (ఏప్రిల్ 27): కాంగ్రెస్ పార్టీ తోనే అన్ని వర్గాలకు మేలు జరగడం తోపాటు అన్ని రకాల అభివృద్ధి జరుగుతుందని చేవెళ్ల ఎంపీ గా కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న రంజీత్ రెడ్డి సతీమణి సీతాదేవి పేర్కొన్నారు. తాండూరు పట్టణంలో శనివారం నాడు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. పలువురు మహిళలు,ప్రజా ప్రతినిధులతో కలిసి ఈ ప్రచారాన్ని సాగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని ఆమె పేర్కొన్నారు. సేవ భావాలు అభివృద్ధి సాధించడం లో ఎంతో పట్టుదలతో ముందుకు సాగే రంజీత్ రెడ్డికి అవకాశం ఇచ్చి ఆదరించాలని ఆమె కోరారు. గతంలో ఎంపీ గా ఉన్నప్పుడు ఎంతో అభివృద్ధి సాధించడం తోపాటు సేవ కార్యక్రమాలు నిర్వహించారని ఆమె గుర్తుచేశారు. బీజేపీ,బీఆర్ఎస్ పార్టీలను నమ్మి మోసపోవద్దని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కల్వ సుజాత, రాష్ట్ర ఓబీసీ సెల్ కన్వీనర్ సునీత సంపత్,తాండూరు మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న,మహిళ నాయకురాళ్లు:శోభారాణి,మధులత,నీరజ బాల్ రెడ్డి,రత్నమాల,తదితరులు ఆమె వెంట ఉన్నారు.



# చేవెళ్ళ గడ్డ బీజేపీ జెండాచాప కింద నీరులా బీజేపీ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

**● పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో దూకుడు పెంచిన బీజేపీ ● ఎంపీపీ బాలేశ్వర గుప్తా**



యాలాల మేజర్ న్యూస్ (ఏప్రిల్ 27):
మండల పరిధిలో శనివారం మండల పరిధిలోని అన్నాసాగర్,బానాపూర్, అడాల్పూర్ గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని బలపరిచి గెలిపించాలని కోరుతూ ఎంపీపీ బాలేశ్వర గుప్తా ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... బిజెపి ఇంటింటికీ ప్రచారంలో దూసుకుపోతుందన్నారు. చేవెళ్ళ లోకసభ నియోజకవర్గ గడ్డ పై బీజేపీ జెండా ఎగరవేయబోతున్నమన్నారు. ప్రతి గ్రామంలో బీజేపీలో చేరికలు తమ గెలుపును చూచిస్తుందన్నారు.గల్లి గల్లి బీజేపీ అని అంటున్నారన్నారు. చేవెళ్లగడ్డ బిజెపి అడ్డ అని అన్నారు. బిజెపి ప్రచారాన్ని చూసి కాంగ్రెస్,బిఆర్ఎస్ దిక్కుతోచని స్థితిలో ఉన్నాయన్నారు.తెలంగాణలో కమల వికాసాన్ని ఎవరు ఆపలేదన్నారు. ప్రతి గ్రామంలో యువత పెద్ద ఎత్తున గులాబీ కండవా కప్పుకోవడం పార్టీకి మరింత బలాన్ని చేకూరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు యాదగిరి,మండల ప్రధాన కార్యదర్శి మధు గౌడ్ రమ్యా నాయక్, ర ఘు తదితరులు పాల్గొన్నారు.

# వీధి నాటకానికి ఆర్థిక చేయుత



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

పరిగి రూరల్ న్యూస్ (ఏప్రిల్ 27): పరిగి మండలం నస్కల్ గ్రామంలో చిరుతల రామాయణం వీధి నాటకానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతీ కిరణ్ బూనేటి వీధి నాటకానికి విరాళం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విధి నాటకాల ద్వారా మన ధర్మాన్ని మన సంస్కృతిని కళ్లకు కట్టే విధంగా అందరికీ తెలిసే విధంగా చూపడం శుభపరిణామం ప్రత్యేకనీగా నిలిచిన పౌరాణిక నాటకాలను, అందరూ ఆదరించాలిఅని తెలిపారుఅలాగే నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారుఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు కేశవులు, కేంద్ర మంత్రిత్వ శాఖకేంద్ర టెలికాం అడ్వైజరి కమిటీ సభ్యులు హరికృష్ణ, బిజెపి సీనియర్ నాయకులు నస్కల్ వెంకటయ్య, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, దస్తయ్య ,పరిగి మండల మాజీ ప్రధాన కార్యదర్శి జోగు రమేష్, నరసింహా, జిల్లా బిజేవైఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ అనిల్ కుమార్, హరి, జైశ్రీరామ్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి



పరిగి రూరల్ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 27): పరిగి మండలం ఎర్రగడ్డ పల్లి గ్రామం లో (ఉర్సు) ఉత్సవాల్లో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ భక్తి భావంతో దేవుని పై నమ్మకంతో ఉండాలని అన్నారు తర్వాత దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# ఎండవేడిమికి అల్లాడిపోతున్న పింఛన్‌దారులు

- రోజు పింఛన్ కోసం ఎండలోనే పడిగాపులు - పట్టించుకోకుండా చోద్యం చూస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు

- ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని కోరుతున్న బీజేపీ నాయకులు చేవెళ్ల నవీన్‌రెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 27) : ఓ పక్క భానుడి భగభగలు.. మరో పక్క పింఛన్‌దారుల వెథలు.. ఎప్పుడు వస్తుందా అంటూ ఎదురుచూపులు.. ఎండలో ఎండకు ఎండుతూ దేవుడా పింఛన్ ఎప్పుడు వస్తుందంటూ ఆందోళన చెందుతున్నారు.. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని సన్‌సిటీ పోస్టాఫీసు వద్ద గత 15 రోజులుగా పింఛన్ కోసం వృద్ధులు,వితంతువులు పడిగాపులు కాస్తున్నారు. ఎన్ని రోజుల నుంచి ఎదురు చూసినా పింఛన్ మాత్రం రావడం లేదని ఆవేదన చెందుతున్నారు. అసలే ఎండలు మండిపోతున్నాయి. వేసవి తీవ్రతతో వారు మరింత ఇబ్బందులు పడుతున్నారు. ఎండలకు బయటకు తిరగాలంటే భయపడాల్సిన పరిస్థితులు ఎలకొన్నాయని, ఈ నేపథ్యంలో పింఛన్ల కోసం రోజుల తరబడి కాళ్లు అరిగేలా తిరగాలంటే ఇబ్బంది అంటూ ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజల సమస్యను దృష్టిలో ఉంచుకొని పింఛన్ వచ్చేలా చూడాలని పింఛన్‌దారులు కోరుతున్నారు.

## పింఛన్లు ఇవ్వడంలో నిర్లక్ష్యం తగదు

**బీజేఎంసీ బీజేపీ నాయకులు చేవెళ్ల నవీన్‌రెడ్డి**



సకాలంలోపింఛన్లు ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమవుతుందని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ బీజేపీ నాయకులు చేవెళ్ల నవీన్‌రెడ్డి అన్నారు. పింఛన్‌దారుల సమస్యపై ఆయన స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పింఛన్ల కోసం వృద్ధులు ప్రతి రోజు దాట వేస్తున్నారని అన్నారు. ఆసరా పింఛన్లను ఏదో తేదీ నిర్ణయితంగా కేటాయించి ఆ రోజున ఇచ్చేలాచూడాలన్నారు. ఏ రోజు పింఛన్ డబ్బులు వస్తాయో తెలియక ప్రతి రోజు ఎండలో నిలబడి పింఛన్ కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. ప్రస్తుతం ఎండలు తీవ్ర స్థాయిలో ఉండటంతో కొంత మంది వృద్ధులు సొమ్మసిల్లి కింద పడిపోయిన సంఘటనలు కూడా ఉన్నాయని అన్నారు. వృద్ధులకు సకాలంలో పింఛన్లను అందజేయాలని ఆయన కోరారు.

# బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యం : ఎంపీపీ విజయలక్ష్మిరమణారెడ్డి





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 27) :బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీపీ విజయలక్ష్మిరమణారెడ్డి అన్నారు. బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా శనివారం మండల పరిధిలోని రామన్నగూడ గ్రామంలో ప్రచారం నిర్వహించి కమలం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... దేశ ప్రజలకు మంచి భవిష్యత్తు ప్రధాని నరేంద్రమోడీ పాలనతోనే సాధ్యమవుతుందని, దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఓటు వేయాలని సూచించారు. మోడీ ప్రభుత్వం అన్ని రంగాల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందని మరింత అభివృద్ధి చెందాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రధాని మోడీ అమలు చేస్తున్న పథకాలతో కోట్ల మంది పేదలు లబ్దిపొందారని తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో 400సీట్లు గెలిచి దేశానికి మళ్లీ మోడీ ప్రధాని కావడం ఖాయమన్నారు. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం ఉత్తుత్తి గ్యారంటీల మేనిఫెస్టోలతో ప్రజలను మోసం చేయాలని చూస్తున్న పార్టీలకు బుద్ధి చెప్పాలన్నారు. వందల ఏళ్ల నుంచి పరిస్కారానికి నోచుకోని రామమందిరం, ఆర్టికల్ 370రద్దు, ట్రిపుల్ తలాక్ లాంటి సమస్యలు పరిష్కరించిన ఘనత ప్రధాని మోడీకి దక్కుతుందన్నారు. మోడీని మరోసారి ప్రధానిగా చూడాలంటే చేవెళ్ల పార్లమెంట్‌లో బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి, బీజేవైఎం నియోజకవర్గం కన్వీనర్ అల్లాడ శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు గాజులగూడెం శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు దుద్దాగు సత్తయ్య, మధుకర్‌రెడ్డి, అభిలాష్,మధుసూదన్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులతో భేటీ అయినా బడంగ్పేట్ నగర పంచాయతీ మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 27): వచ్చేనెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల ను దృష్టిలో పెట్టుకుని శుక్రవారం నాడు బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని నాదర్గుల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులతో బడంగ్పేట్ నగర పంచాయతీ మాజీ వైస్ చైర్మన్ చిగురింత నర్సింహారెడ్డి భేటీ అయ్యారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించే దిశగా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. అదేవిధంగా పార్టీ విజయానికి గడపగడపకు ప్రచారం ప్రారంభించాలని కార్యకర్తలకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కొరకు ఇంటింటి ప్రచారం



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 27): చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముద్రాజ్ విజయం కొరకు మహేశ్వరం నియోజకవర్గ మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ఆదేశానుసారం శుక్రవారం నాడు మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ చౌరస్తాలో గల శివాలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి ఇంటింటి ప్రచారం కొనసాగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా ప్రచార కమిటీ అధ్యక్షులు సునీత బాలరాజ్, సిద్దాల లావణ్య మహిళా కమిటీ ఆధ్వర్యంలో మీర్పేట్ ఏరియాలో ఇంటింటికి తిరిగి ప్రచార కార్యక్రమంలో భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, కార్పొరేటర్లు కోఆప్షన్ సభ్యులు మీర్పేట్ బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు బి ఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు మహిళా అధ్యక్షుడు నాయకురాళ్ళు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలని విస్తృత ప్రచారం



కందుకూరు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 27): చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజును భారీ మెజారిటీతో గెలిపించాలని టిఆర్ఎస్ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. శనివారం మండల పరిధిలోని మురళి నగర్, చిప్పలపల్లి, దన్నారం గ్రామాలలో ఇంటింటికి తిరిగి కారు గుర్తుకు ఓటు వేసి జ్ఞానేశ్వర్ ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని గులాబీ జెండాలను ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో భాగంగా 6 గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైనదని, నేడు తెలంగాణలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ పథకాలే ఆదర్శంగా నిలుస్తున్నాయని గుర్తు చేశారు. పార్లమెంటులో తెలంగాణ గళం వినిపించాలంటే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మన్నే జయేందర్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ అధ్యక్షులు సురసాని సురేందర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ దేవరశెట్టి, చంద్రశేఖర్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు గంగాపురం లక్ష్మి నరసింహ రెడ్డి,ఆనేగౌని అంజయ్య గౌడ్, సీనియర్ నాయకులు కాకి దశరథ ముదిరాజ్, ఉపాధ్యక్షులు దామోదర్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సామ ప్రకాష్ రెడ్డి, గుయ్యని సామయ్య, దర్శన్ రెడ్డి, కృష్ణారెడ్డి, బర్కం వెంకటేష్, బొక్క దీక్షిత్ రెడ్డి జంగయ్య, లక్ష్మణ్ చారి తదితరులు పాల్గొన్నారు.

## బిజెవైఎం రాష్ట్ర ఆఫీస్ కో-ఆర్డినేటర్‌గా జెల్ల శివానంద్

**నియామకపత్రం అందజేసి అభినందించిన బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షులు మహేందర్**



నందిగామ, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 27): భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర ఆఫీస్ కో ఆర్డినేటర్‌గా నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామానికి చెందిన జెల్ల శివానంద్ నియమతులయ్యారు. ఈమేరకు శనివారం రాష్ట్ర కమిటి కార్యాలయంలో బిజెవైఎం జిల్లా అధ్యక్షులు యాదీష్ తో కలిసి రాష్ట్రకమిటి అధ్యక్షులు సేవెల్ల మహేందర్ తనకు నియమక పత్రం అందజేసినట్లు శివానంద్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏబీవీపీ కళాశాల అధ్యక్షులుగా, నగర సంయుక్త కార్యదర్శిగా, బాగ్ కన్వీనర్‌గా, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్‌గా బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించినట్లు, తన పై విశ్వాసంతో బిజెవైఎం రాష్ట్ర ఆఫీస్ కో-ఆర్డినేటర్‌గా నియమించిన బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షులు సెవెల్ల మహేందర్, సహకరించిన రాష్ట్ర కార్యదర్శి ప్యాట అశోక్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి,అందే బాబయ్య, బిజెవైఎం జిల్లా అధ్యక్షులు యాదీష్‌లకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. తనపై ఉంచిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తించి బిజెవైఎం బలోపేతానికి శాయశక్తులా కృషిచేస్తానని తెలిపారు.

## భారత రాష్ట్ర సమితి 23వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



బాలాపూర్ మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 27): 28వ డివిజన్లో భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బి ఆర్ఎస్ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి ఆధ్వర్యంలో బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు భారత రాష్ట్ర సమితి జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ... రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ గెలవడం ఖాయమని ధీమ వ్యక్తం చేశారు. మాజీ విద్యాశాఖ మంత్రి స్థానిక శాసనసభ్యురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి ఆదేశనానుసారంగా కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలిపించుటకు ప్రతి ఒక్కరు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఇంటింటి ప్రచారంలో ప్రతి కాలనీవాసులు సంపూర్ణంగా మద్దతిస్తున్నారని తెలిపారు. 28వ డివిజన్ కార్పొరేటర్ ఫ్లోర్ లీడర్ సూర్ణ గంటి అర్జున్, బి ఆర్ఎస్ వివిధ విభాగాల సంఘాల అధ్యక్షులు అభిమానులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

● అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ● చిన్నారులకు పట్టాలు ప్రధానం చేసిన అల్వాల్ సీడీపీవో



మేడిపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 27)ః చిన్నారుల శారీరక, మానసిక వికాసానికి అంగన్వాడీలు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎల్ అల్వాల్ ప్రాజెక్ట్ సీడీపీవో డి. స్వాతి సూచించారు. ఘట్కేసర్ మండలం కాచివానిసింగారం అంగన్వాడీ కేంద్రంలో శనివారం నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే వేడుకలలో ఆమె పాల్గొని పాఠశాలలో చేరేందుకు సన్నద్ధమైన చిన్నారులకు పట్టా సర్టిఫికేట్లు అందజేశారు. ఈ సందర్భంగా తల్లులనుద్దేశించి సీడీపీవో మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో అమ్మ ఒడిని తలపించేలా, కంటికి రెప్పలా కాపాడుతూ చిన్నారుల ఆలనా, పాలనా చూడడమే గాకుండా బలవర్ధకమైన పౌష్టిక ఆహారాన్ని అందిస్తున్నాయన్నారు. చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యంతో పాటు ఆట, పాటలతో విద్యా బుద్దులు నేర్పిస్తున్నారని, ఇవి పిల్లల సమగ్ర ఎదుగదలకు తోడ్పతున్నాయన్నారు. చిన్ననాటి నుంచే పిల్లల సమగ్ర వికాసానికి అందజేస్తున్న ఆహారంతో పిల్లల్లో మంచి అలవాట్లతో క్రమపద్ధతిలో వికాసం చెందేలా సుశిక్షితులైన అంగన్వాడీ టీచర్లు ద్వారా ప్రభుత్వం సేవలు అందిస్తోందని వివరించారు. అంగన్వాడీల్లో ప్రైవేటుకు మించి మెరుగైన శిక్షణతో పిల్లలు నేర్చుకున్న వాటిని భవిష్యత్తులో మరచిపోలేని విదంగా పిల్లల్లో మెదడు వికాసానికి దోహదపడతాయన్నారు. ఈ వేడుకలో కొర్రెముల సెక్టార్ సూపర్వైజర్ ఎన్. సంధ్యారాణి, స్థానిక అంగన్వాడీ కేంద్రాల టీచర్లు ఎ. రజని, జి. ఉ మారాణి, ఎన్. సరస్వతిలతో పాటు పలువురు తల్లులు పాల్గొన్నారు.

# ఎంపీ వంశీచంద్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి



హస్నాబాద్‌లో ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 27): మహబూబ్‌నగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. శనివారం కొడంగల్ మండలంలోని హస్నాబాద్ గ్రామంలో మాజీ సర్ప ంచ్ బి.పకీరప్ప ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభు త్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. మే 13న జరిగే ఎన్నికల్లో చేయి గుర్తుపై ఓటు వేయాలని ఓటర్లతో అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మల్లేశ్, లక్ష్మారెడ్డి, డి.అంజిలయ్య, భీమ్ రెడ్డి, ఆనంద్, నర్సిములు, చంద్రప్ప, నాగప్ప, ఎండీ.జావీద్, యూనుస్, రాము లు, హన్మంతు, భీమేశ్, హమీద్, సలీం, అబ్దుల్లా, నయీమ్ పాల్గొన్నారు.

# జాహ్నవి కళాశాలలో ఘనంగా కాన్వకేషన్ డే వేడుకలు

● దేశాభివృద్ధిలోనూ విద్యార్థులు భాగస్వాములు కావాలని చైర్మన్ పరమేశ్వర్ సూచన






మేడిపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 27)ః విద్యార్థుల అవిశ్రాంత కృషి, అంకితభావా నికి నిదర్శనంగా కాన్వకేషన్ డే మరచిపోలేని మధుర జ్ఞాపకంగా నిలిచిపోతుంద ని, సాధించిన విజయాలను ఆస్వాదించే అద్భుతమైన అనిర్వచనీ యమైన అను భూతిని కల్పించే సదవకాశమని జాహ్నవి విద్యా సంస్థల చైర్మన్ ఎ. పరమేశ్వర్ అన్నారు. జాహ్నవి పీజీ, డిగ్రీ కళాశాల కాన్వకేషన్ డే వేడుకలు శనివారం బోడుప్పల్ బ్రాంచ్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పట్టాలు పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. చిన్ననాటి నుంచి విద్యాలయాల్లో అభ్యసిస్తున్న విద్యార్థులు పరిణతి చెంది పీజీ, డిగ్రీ స్థాయికి రావడం, కాన్వకేషన్ డే రోజు పట్టాలు అందుకోవడం మరచిపోలేని తీపి జ్ఞాపకమన్నారు. ఆర్జించిన విద్యతో ప్రయోజకులై ఉద్యోగాలు సాధించి కుటుంబాన్ని పోషించడంతో పాటు దేశాభివృద్ధిలో తమ వంతు భాగస్వామ్యాన్ని కలిగి ఉండాలని కోరారు. పీజీ పూర్తి చేసిన విద్యార్థులకు శుభాకాంక్షలు అందజేస్తూ 26 సంవత్సరాల అకాడమిక్స్ అనుభవం కలిగిన తమ విద్యా సంస్థ నుంచి ఇప్పటి వరకు కొన్ని వేల మంది పీజీ పట్టాలు అందుకున్నారని తెలిపారు. ఈ వేడుకలో విద్యా సంస్థ వైస్ చైర్పర్సన్ ఎ. లక్ష్మి, కళాశాల ప్రిన్సిపాల్ జె. శిల్ప, అధ్యాపక 'బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్లపై అవగాహన సదస్సు



అవగాహన కల్పిస్తున్న దృశ్యం.

దోమ, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 27)ః దోమ మండల కేద్రంలో లోక్ సభ ఎన్నికలకు సంబంధించి ఓటర్లకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయటం జరిగింది. ఈ అవగాహనా సదస్సు కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో మహేష్ బాబు మాట్లాడుతూ ఓటర్లు మద్యం మరియు డబ్బు ఇతరత్రా ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలని కోరారు. అదేవిధంగా తాసిల్దార్ పురుషోత్తం మాట్లాడుతూ మనది అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని ఈ దేశంలో ప్రజలందరూ స్వేచ్ఛాయుతంగా ఓటు హక్కును వినియోగించుకోవడానికి అవకాశం ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు సుదర్శన్, శివ ప్రసాద్,పంచాయతీ కార్యదర్శి చంద్ర శేఖర్, ఏపిఎం సురేష్ ,సిసిలు లు జంగయ్య ,నర్సింలు, వి ఓఏలు మాధవి, భాగ్య, మౌనిక, చంద్రశేఖర్ మరియు మహిళా సంఘనీ సభ్యులు గ్రామస్తులుతదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీతో ఎంతో మేలు : టెక్నికల్ అసిస్టెంట్ బాలయ్య



దోమ, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 27)ః ఉపాధి హామీ పనులతో ఎంతో మేలు కలుగు తుందని టెక్నికల్ అసిస్టెంట్ బాలయ్య అన్నారు. శనివారం పరిగి నియోజకవర్గ దోమ మండల పరిధిలోని ఊటుపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలతో ఆయన మాట్లాడు తూ... కూలీలు ఉపాధి హామీ పథకం పనులతో నిర్దేశించిన కొలతల మేరకు పనులు చేసి ఆర్థికంగా లబ్ధి పొందాలని అన్నారు. ప్రభుత్వం కూడా ఉపాధి హామీ దినసరి కూలీని 300 రూపాయలకు పెంచడం జరిగిందని కావున ప్రతి ఒక్కరు నిర్దేశించిన కొలతల మేర పనులు చేయాలని అన్నారు. అదేవిధంగా ఎండ తీవ్రత కారణంగా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఎండ తీవ్రత ఎక్కువగా కాకముందే ఉదయాన్నే వచ్చి పనులు చేసుకోవాలని సూచించారు. రైతులకు ఉపయోగపడే విధంగా పనులు కొనసాగించాలని అదేవిధంగా రైతులు కూడా ఉపాధి కూలీలకు సహకరించాలని కోరారు.కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణయ్య ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# చెల్లాపూర్ గ్రామంలో కాంగ్రెస్ ఇంటి ఇంటి ప్రచారం



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (ఎప్రిల్ 27)ః
మండలం లోని చెల్లాపూర్ గ్రామం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించారు. ముందు గా హనుమాన్ టెంపుల్ లో ప్రతేక పూజలు చేశారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 6 గ్యారెంటీ లు ప్రజలకు తెలుపుతూ పార్లమెంట్ అభ్యర్థి చల్ల వంశీచందర్ రెడ్డి కి ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించలనీ కొరరు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ శరణయ్య మాట్లాడుతూ రాష్టంలో అభివృద్ధి పథంలో దూసుకుపోవాల ంటే పార్లమెంట్ అభ్యర్థికీ ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ శరణయ్య కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు దాసరి రాజప్ప అల్లపురం రమేష్ మాజీ వార్డ్ మెంబెర్ సుంకరి శ్రీనివాస్ సి మహిపాల్ సుంకరి మల్లేష్ కాంగ్రెస్ గ్రామయూత్ అధ్యక్షుడు ఎం రాఘవేందర్. ఎం.పవన్.మాల వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం



కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 27): మహబూబ్‌నగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డికి మద్దతుగా కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. శనివారం కొడంగల్ పట్టణంలోని శాంతినగర్ కాలనీలో కాంగ్రెస్ మైనారిటీ సెల్ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ హమీద్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మే 13న జరిగే ఎన్నికల్లో చేయి గుర్తుపై ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ కలీమ్, ఇనాయత్‌ఖాన్, అబ్దుల్ అహ్మద్, ఎండీ.అజ్మత్, శ్రీ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వీధి నాటకం యొక్క గోడ పత్రికను విడుదల చేసిన కేఎస్ఆర్ ట్రస్టు చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి



వాల్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న దృశ్యం.

దోమ, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 27)ః దోమ మండలపరిధిలో ని మోత్కూరు గ్రామం లో వచ్చే నెల 03-05-2024 శుక్రవారం రోజు ప్రారంభమగు శ్రీ వెంకటేశ్వర మహాత్మ్యం వీధి నాటకం యొక్క గోడ పత్రికను నాటకోపాధ్యాయు లు పాత్రధారు లు కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి చేతుల మీద ఆవిష్కరింపజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణయ్య, మల్లేశ్, లక్ష్మయ్య, కృష్ణయ్య, శ్రీనివాస్, మల్లేశ్, బిచ్చయ్య, నర్సింలు, అంజి మరియు తదితరులు పాల్గొన్నారు.

## లింగాపూర్ తండాలో

# అక్రమ ఫామ్ హౌస్‌ల నిర్మాణాల దందా

● అనుమతులు లేకుండా ఎకరంన్నర స్థలంలో పక్కా నిర్మాణాలు ● ప్రభుత్వ ఆదాయానికి పెద్ద ఎత్తున గండి ● నోటీసులిచ్చి చేతులు దులుపుకున్న పంచాయతీ అధికారులు ● ఎంతటివారైనా కూల్చేస్తాం : ఎంపీఓ. నంద కిషోర్



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఏప్రిల్, 27) : ఎటువంటి అనుమతులు తీసుకోకుండా పామ్ హౌజ్‌ల పేర, ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా, బారీ నిర్మాణాలు చేస్తూ, ప్రభుత్వ ఆదాయానికి పెద్ద ఎత్తున గండి కొడుతున్న ఫామ్ హౌస్ నిర్వాహకులను పంచాయతీ అధికారులు పట్టించుకోక పోవటం పట్ల స్థానికుల నుండి సర్వత్రా నిరసన వ్యక్తమవుతోంది. దీనిలో, ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని, పూర్తి స్థాయిలో విచారణ జరిపించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

....ఇందుకు సంభందించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. మేడ్చల్ జిల్లాలోని మూడు చింతలపల్లి మండలం లింగాపూర్ తండా గ్రామ సర్వే నెంబర్: 5/ఎ/1,5/వి1/1లో దాదాపు ఎకరంన్నర స్థలం ఉంది. ఇందులో, ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ఫామ్ హౌస్‌ల పేర నిర్వాహకులు ఇప్పటికే అక్రమ నిర్మాణం చేపట్టగా, మరిన్ని నిర్మాణాలు చేపట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. దీనితో, ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి పెద్ద ఎత్తున గండి పడుతోంది. తమ కళ్ల ముందే ఇంత జరుగుతున్నా, జరుగుతున్నా పంచాయతీ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోక పోవటం వల్ల అక్రమ నిర్మాణదారులు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం, అక్రమ నిర్మాణ దారుల బరితెగింపు, వీరిరువురి మధ్య ఉన్న సంబంధాలపై స్థానికులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.



**నోటీసులు ఇచ్చాం... పంచాయతీ కార్యదర్శి రాజేశ్వర్ రెడ్డి:**
ఈ అక్రమ నిర్మాణాలపై స్థానిక పంచాయతీ కార్యదర్శి రాజేశ్వర్ రెడ్డిని వివరణ కోరగా.....నోటీస్ ఇచ్చామని సమాధానం ఇచ్చారు. ఈ గ్రామ పంచాయతీ పరిధిలో ఇటు పంచాయతీ, అలాగే రెవెన్యూ, ఇరిగేషన్ అధికారుల అనుమతు లు లేకుండానే అక్రమ ఫామ్ హౌస్‌ల నిర్మాణాలు జరుగుతున్నా, వాటిపైన చట్ట రీత్యా చర్యలు తీసుకోకుండా నోటీసుల జారికే పరిమితం కావడం, నిర్మాణా లు పూర్తి కాకముందే టాక్స్ నోటీసులు ఇవ్వడం, గ్రామ పంచాయతీకి గండి పడుతోందనీ, పంచాయతీ అధికారులు తీరుపై స్థానికులు మండిపడుతున్నారు.

**అనుమతి లేని వాటిపై చర్యలు... ఎం.సీ.పల్లి ఎం.పీ.ఓ నంద కిషోర్ వివరణ:**
ఈ అక్రమ, అనుమతి లేని ఫామ్ హౌస్ నిర్మాణ దారులపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని ఎం.సి.పల్లి ఎం.పి.వో. నంద కిషోర్ అన్నారు. అక్రమ నిర్మాణాలు చేపట్టే వారు ఎంతటి వారైనా సరే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.





# పట్టపగలు రెండిళ్లలో చోరీ..

## భారీ మొత్తంలో బంగారం, వెండి ఆభరణాల అపహరణ



ఘట్ కేసర్ రూరల్, మేజర్ న్యూస్( ఏప్రిల్ 27) : పట్టపగలు తాళం వేసి ఉన్న రెండిళ్లలో దొంగలు పడి 23 తులాల బంగారం, 58 తులాల వెండి ఆభరణాలను దోచుకెళ్లిన ఘటన రాచకొండ పోలీసు కమిషనరేట్ పోచారం ఐటీ కారిడార్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోచారం ఐటీసీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చౌదరిగూడ పంచాయతీ స్వర్ణగిరి కాలనీలో నివాసం ఉంటున్న బి.స్వాతి(27) ఈనెల 26న ఉదయం ఇంటికి తాళం వేసి పని నిమిత్తం బయటకు వెళ్లింది. అదే రోజు రాత్రి ఇంటికి వచ్చి చూడగా తాళం పగలుగొట్టి ఉండటం తో పాటు బెడ్ రూం లోని బీరువాలో బట్టలన్నీ చిందరవందరగా పడి ఉన్నాయి. బీరువాలో భద్రపరించిన 15 తులాలు బంగారు ఆభరణాలు, 28 తులాల వెండి వస్తువులు కనిపించలేదు. దీంతో గుర్తు తెలియని దుండగులు ఇంట్లోకి ప్రవేశించారని బాధితురాలు మామ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మరోసంఘటనలో ...
పోచారం ఐటీకారిడార్ పోలీసు స్టేషన్ పరిధి చౌదరిగూడ పంచాయతీ స్వర్ణగిరి కాలనీలో నివాసం ఉంటున్న ప్రైవేటు ఉద్యోగి సీతాపాండు (45) ఈనెల 26న ఇంటికి తాళం వేసి భార్య కవితతో కలిసి ఎల్బీనగర్ లోని ఓ ప్రైవేటు హాస్పిటల్ కు వెళ్లారు. తిరిగి రాత్రి వచ్చి చూడగా ఇంటి తాళం పగలుగొట్టి ఉంది. ఇంట్లోని బీరువాలో దాచిన 8.3 తులాల బంగారు ఆభరణాలు, 30 తులాలు వెండి వస్తువులు కనిపించక పోవడంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

## ఆపరేషన్ సతర్క్ ద్వారా

# అక్రమ మధ్య రవాణాకు చెక్

● 32 సీసాల అక్రమ మద్యం పట్టివేత ● రూ.38000 విలువ గల అక్రమ మద్యం సీజ్ చేసిన ఆర్పిఎఫ్ సిబ్బంది ● వివరాలు వెల్లడించిన ఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్



పట్టుబడ్డ అక్రమ మద్యం

వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 27): ఆర్పిఎఫ్ సీనియర్ డివిషనల్ సెక్యూరిటీ కమిషనర్ దెబాష్మిత ఆదేశాల ప్రకారం ఆపరేషన్ సతర్క్ ద్వారా వికారాబాద్ రైల్వే స్టేషన్లో సుమారు 38000 విలువ గల మద్యంను ఆర్పిఎఫ్ అధికారులు సీజ్ చేశారు. శుక్రవారం రాత్రి పన్నెండు గంటల ప్రాంతంలో వికారాబాద్ ఆర్పిఎఫ్ ఆద్వర్యంలో వికారాబాద్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్, వికారాబాద్ జిఆర్పి తో కలిసి గోవా నుండీ జైషిడ్ వెళ్ళే వాస్కోడిగామా ట్రైన్లో సోదాలు నిర్వహిస్తుండగా అక్రమంగా తరలిస్తున్న 32 సీసాల మద్యం ను అధికారులు సీజ్ చేశారు. ఎన్నికల నేపథ్యంలో సీజ్ చేసిన మద్యం విలువ 37,632/- కాగా, నిజానికి దీని మార్కెట్ విలువ చాలా ఎక్కువ. ఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్ నేతృత్వంలో ఉమ్మడి జట్టు సోదాల లో దొరికిన అక్రమ మద్యం బాటిళ్లను తగు చర్యల నిమిత్తం ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ వీరాంజనేయులుకి అప్పగించారు. ఈ ఆపరేషన్ సతర్క్‌ను నిర్వహించడానికి సహకరించిన సిబ్బందిని పైఅధికారులు అభినందించారని సమాచారం.

# ప్రజలకు అండ... బీఆర్ఎస్ జెండా

● బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలి
● చేవెళ్లలో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా కార్యక్రమం



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 27) :ప్రజలకు అండ....బీఆర్ఎస్ జెండా అని డీసీఎంఎస్ చైర్మెన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు వంగ శ్రీధర్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్‌కు మద్దతుగా శనివారం మండల పరిధిలోని రావులపల్లి, గొల్లపల్లి గ్రామంలో ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేడుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... కాంగ్రెస్, బీజేపీ మాయమాటలు మరోసారి నమ్మి మోసపోవద్దన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో ప్రవేశపెట్టాని పథకాలు తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రతి గడపకు అందించామన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలకు బుద్ది చెప్పాలంటే బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చేవెళ్లలో పార్టీ జెండా ఎగురవేశారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షులు తోట చంద్రశేఖర్, నాయకులు మాధవ్‌గౌడ్, మద్దెల చింటూ, రామగౌడ్, రాములు, ముకుందంగౌడ్, రాంప్రసాద్, ఘని, నర్సింలు తదితరులు ఉన్నారు.



## బీఆరెస్ బలం భారీగా పుంజుకుంది: మంచిరెడ్డి కిషన్‌రెడ్డి



శంషాబాద్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 27) : బీఆరెస్ పార్టీ 24వ ఆవిర్భా దినోత్సవం సందర్భంగా శంషాబాద్‌లో వున్న రంగారెడ్డిజిల్లా తెలంగాణ భవన్‌లో జిల్లా బీఆర్ఎస్ మాజీ ఎమ్మేల్యే మంజిరెడ్డి కిషన్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మేల్యే టి.ప్రకాశ్ గౌడ్ ముఖ్యఅతిథిలుగా పాల్గొని బీఆర్ఎస్ పార్టీ జండాను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ ఓటమి ఓటమేకాదు ఒక అడుగు వెనక్కి వేసినంత మాత్రానా ఓరిగేదేమీలేదు బీఆర్ఎస్ క్యాడరు ఎక్కడా పోలేదు. ముందుకంటే ఇప్పుడు బీఆర్ఎస్ పుంజుకుంది రెట్టింపు ఉత్సాహాంతో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పనిచేసి నేడు అధిక సంఖ్యలో పార్లమెంటు అభ్యర్థులను గెలుచుకోబోతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపల్, మండల బీఆర్ ఎస్ అధ్యక్షులు వెంకటేశ్ గౌడ్, చంద్రారెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ సుష్మమహేందర్‌రెడ్డి, జడ్పీటీసీ తన్వీరాజు, కౌన్సిలర్లు గణేష్ గుప్త, మోహన్‌రావ్, నీరటిరాజు తదితర బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలు ఓటు హక్కును సద్వినియోగించుకోవాలి : నోడల్ ఆఫీసర్ శరత్‌చంద్ర



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 27) : ప్రజలు ఓటు హక్కును సద్వినియోగించుకోవాలని సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ కార్యక్రమం నోడల్ ఆఫీసర్, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర అన్నారు. శనివారం ఐ ఓట్ ఫర్ షూర్ అనే థీమ్‌తో గిరిధారి ఆర్ట్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారికి ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ శరత్‌చంద్ర మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఓటు ఆవశ్యకతను తెలుసుకొని ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరేష్, అసోసియేషన్ ప్రెసిడెంట్ గుర్జీత్‌సింగ్, వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ జొన్నదుల, జనరల్ సెక్రటరీ శ్రీకాంత్ చల్ల, రెసిడెంట్స్ వెంకట్ ధరణి, రామ్మోహన్, విజయ్, కాశిరెడ్డి, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితుడికి కాంగ్రెస్ సీనియర్ నేత పరామర్శ –ఆర్థిక సహాయం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 27): మాడ్గుల మండల కేంద్రానికి చెందిన అన్నెపాక ప్రవీణ్ గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ హైద్రాబాద్ దిల్‌షుక్‌నగర్ సప్తగిరి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ మేరకు విషయం తెలుసుకున్న కాంగ్రెస్ సీనియర్‌నేత సూధిని కొండల్‌రెడ్డి శనివారం సప్తగిరి ఆసుపత్రికి చేరుకొని బాధితుడు ప్రవీణ్‌ను పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం 3వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసినట్లు మాడ్గుల తాజా మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు తెలిపారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కు మెరుగైన వైద్యం అందించి త్వరగా కోలుకునేలా చూడాలని కాంగ్రెస్ నేత కొండల్‌రెడ్డి ఆసుపత్రి వైద్యులను కోరినట్లు ఆయన వివరించారు. బాధితుడిని పరామర్శించినవారిలో సూధిని కొండల్‌రెడ్డి వెంట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఉన్నట్లు మాజీ ఉపసర్పంచ్ తెలిపారు.

## మైసమ్మ సన్నిధిలో ఎంపి అభ్యర్థి మల్లు రవి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 27): కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మ దేవాలయాన్ని శనివారం నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసరెడ్డి నారాయణరెడ్డి, మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్, టిపిసిసి అధికారప్రతినిధి ఠాగూర్ బాలాజీసింగ్, టిపిసిసి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్, డిసిసి అధికార ప్రతినిధ గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మముదిరాజ్, కాంగ్రెస్ నాయకులతో కలిసి సందర్శించారు. ఈసందర్భంగా గర్భగుడిలో అమ్మవారికి వారు ప్రత్యేక పూజలు నిర్వహించి లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించి కేంద్రంలో అధికారంలోకి వచ్చేలా చూడాలని మైసమ్మ దేవతను కోరుకున్నారు. వారి వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు జవహర్‌లాల్ నాయక్, చందోజీ, శేఖర్‌గౌడ్, లక్పతినాయక్, వెంకటేష్, మల్లయ్యనాయక్ తదితరులు ఉన్నారు.

## 29న సర్వసభ్య సమావేశం

దోమ, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 27)ః మండలంలోని ఎంపిడిఓ కార్యాలయం ఈనెల 29 నా ఎంపిపి పటేల్ విజయ్ కుమార్ అధ్యక్షతన ఉదయం 11గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నాట్లు ఎంపిడిఓ విజయలక్ష్మి తెలిపారు. సమీక్షా సమావేశంలో ఎంపిటిసిలు మండల స్థాయి అధికారులు తప్పకుండ హాజరు కావాలని కోరారు.

## చేవెళ్ల ప్రజలంతా కొండా వెంటే – కొండా సంగీతా రెడ్డి

హైదరాబాద్,మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్ సెగ్మెంట్ లోని ప్రజలంతా బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి వెంటే ఉంటారన్నారు ఆయన సతీమణి కొండా సంగీతా రెడ్డి. శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని హోటల్ దస్ పల్ల లో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా సంగీతా రెడ్డి మాట్లాడుతూ కొండా విశ్వేశ్వర్ రెడ్డి నిత్యం ప్రజలందరికీ అందుబాటులో ఉండే నాయకుడని అన్నారు. చేవెళ్ల ప్రాంతంలోని ప్రజలంతా తమ తమ పార్టీలను పక్కనపెట్టి వ్యక్తిగతంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతునిస్తున్నారని చెప్పారు. మే 13న జరగనున్న ఎన్నికలో అర్బన్ ప్రాంత ఓటర్లు భారీ సంఖ్యలో పాల్గొనాలని కొండా సంగీతా రెడ్డి పిలుపునిచ్చారు. ప్రజలంతా తమ కోసం, తమ పిల్లల భవిష్యత్తు కోసం నరేంద్ర మోడీని ఎన్నుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు, మేధావులు, ఐటీ నిపుణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పట్నంలో ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 27): బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించి పార్టీ జెండాను ఎగరవేసారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ తొలి దశ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో 369 మంది తెలంగాణ ఉద్యమ కారులను కాల్చి చంపిన చరిత్ర కాంగ్రెస్ పార్టీ దేనని గుర్తు చేశారు. తెలంగాణ కోసం కేసీఆర్ ఉద్యమాన్ని ప్రారంభించి 14 సంవత్సరాలు మడమ తిప్పని పోరాటం చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారని అన్నారు. కెసిఆర్ ఉద్యమాన్ని నీరు కార్చడానికి కాంగ్రెస్ పార్టీ ఎన్నో కుట్రలు పన్నిందని, ఉద్యమ పార్టీని నిర్వీర్యం చేయడానికి ప్రయత్నించిందని విమర్శించారు. కాంగ్రెస్ కుట్రలను ఛేదించి రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ 10 ఏళ్లలో అన్ని రంగాలలో తెలంగాణను దేశంలో అగ్రగామిగా నిలబెట్టారని పేర్కొన్నారు. కాంగ్రెస్ అబద్ధపు హామీలతో మోసపోయిన ప్రజలు నాలుగు నెలల వ్యవధిలోనే కాంగ్రెస్ మోసాలను తిరిగి గుర్తించారని అన్నారు. తెలంగాణ ప్రజల గుండెచప్పుడుగా టిఆర్ఎస్ పార్టీ తెలంగాణలో ఎల్లకాలం ఎదుగుతుందని, పార్లమెంట్ ఎన్నికల్లో మెజారిటీ స్థానాల్లో సాధిస్తుందని అన్నారు. స్వార్థపూరిత నాయకులు ఒక్కరిద్దరూ పార్టీని వీడి పోయిన టిఆర్ఎస్ కు వచ్చే నష్టమేమీ లేదని వారు చరిత్ర హీనులుగా మిగిలిపోతారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్త వెంకటరమణారెడ్డి, ఎంపీపీ క్రుపేష్, జడ్పిటిసి జంగమ్మ, మండల పార్టీ అధ్యక్షులు బుగ్గ రాములు, కిషన్ గౌడ్, రమేష్ గౌడ్, మున్సిపల్ అధ్యక్షులు కొప్పు జంగయ్య, అల్వాల వెంకటరెడ్డి, పాశం దామోదర్, జర్కొని రాజు, నిట్టు జగదీష్, ముత్యాల చిన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ బస్సుయాత్రకు బ్రహ్మరథం పడుతున్న తెలంగాణ ప్రజలు

**- ఇర్విన్ తాజా మాజీ సర్పంచ్ రాజమోని పుష్పలతజంగయ్యయాదవ్**

మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 27): తెలంగాణ రాష్ట్ర ప్రజల ప్రయోజనాల పరిరక్షణకు బిఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చేపట్టిన బస్సుయాత్రకు మాడ్గుల మండలంలోని వివిధ గ్రామాలతో పాటు ఇర్విన్ గ్రామం నుండి బిఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు తరలివెళ్ళినట్లు ఆ గ్రామ తాజీ మాజీ సర్పంచ్ రాజమోని పుష్పలతజంగయ్యయాదవ్ తెలిపారు. కేసీఆర్ చేపట్టిన బస్సుయాత్ర శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో 4వ రోజు నిర్వహించగా ఉమ్మడి జిల్లా నలుమూలల నుండి ప్రజలంతా భారీ సంఖ్యలో తరలివచ్చి బస్సుయాత్రకు బ్రహ్మరథం పట్టినట్లు వివరించారు. ఈమేరకు మాజీ సర్పంచ్ మాట్లాడుతూ కేసీఆర్ బస్సుయాత్రకు తరలినవారిలో మాజీ వార్డుసభ్యులు కొప్పుల శివరాజ్‌గౌడ్, ఈసం తుప్పలయ్యగౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుండె



ఎల్లయ్యగౌడ్, బెల్లంకొండ రవి, బావాజీ శ్రీనివాస్, జెల్ల శేఖర్‌గౌడ్, రవి తదితరులు ఉన్నట్లు తాజా మాజీ సర్పంచ్ పుష్పలతజంగయ్యయాదవ్ తెలిపారు.

## దైవ చింతనతో సన్మార్గం – టిపిసిసి సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 27): హన్మాస్‌పల్లి వీరాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం రావుల పూజ, ఫనీంద్రగౌడ్ కుటుంబ సభ్యుల అధ్వర్యంలో స్వామీ వారికీ అభిషేకం, హోమం, సత్యనారాయణ స్వామి వ్రతం, అన్నదానం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానకి టిపిసిసి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్ స్థానక నాయకులతో కలిసి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మట్లాడుతా ప్రతి వ్యక్తి దైవ చింతనతో మెలిగితే సన్మార్గానా పయనించి ఉత్తమ శిఖరాలకు చేరుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ శంకర్, నాయకులు కేశవులు, నర్సింహా గౌడ్, రాజు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ప్రభావతి జైన్,ఆయిళ్ళ లక్ష్మమ్మ, రావుల కరుణశ్రీ, గోదా ఉమాదేవి యాదగిరి గౌడ్, సంధ్యా రాణి సురేష్ గౌడ్, శిరీష రాజేష్,లలిత వెంకటయ్య గౌడ్, జ్యోతి, ఫలానీష్ గౌడ్, సుగంధ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## ప్రైవేట్ కళాశాలలు రిజిస్ట్రేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలి

- జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి

**శాఖ అధికారి : జి.వినోద్ కుమార్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 27)ః మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లాలో ఉన్న ప్రతి ప్రవేట్, కార్పోరేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యాలు తమ కళాశాల పేరును రిజిస్టేషన్ చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి జి.వినోద్ కుమార్ అన్నారు. ఇందుకు గాను ఆయా కళాశాల లు తమకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. శనివారం వినోద్ కుమార్ ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ, మేడ్చల్ జిల్లాలో కొనసాగుతున్న ప్రైవేట్ జూనియర్ కళాశాలలు సంబంధిత డాక్యుమెంట్లతో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జిల్లాలో పేరొందిన



జూనియర్ కళాశాలలను జిల్లా ఎంపీక కమిటీ షార్ట్ లిస్ట్ తయారు చేస్తుందని, అన్ని ప్రాథమిక సౌకర్యాలతో చాలినంత వసతి, జె.ఈ.ఈ, ఎం.సెట్ లాంటి ప్రవేశ పరీక్షలో ఏకరీతిలో అధిక సక్సెస్ రేటును కలిగి ఉండాలన్నారు. నియమావళికి సంభందించిన పూర్తి వివరాలను ఈ–పాస్ వెబ్ సైట్లో చూడవచ్చని ఆయన సూచించారు. ఈ ప్రైవేట్ జూనియర్ కళాశాలలు రెండు రోజుల్లో ఈ–పాస్ లో కళాశాల రిజిస్ట్రేషన్‌చేసుకోవాలని, తనిఖీ నిర్వహించి మే 3 – 8 ల మధ్య కళాశాలలను ఎంపిక చేయటం జరుగుతుందని, వినోద్ కుమార్ వివరించారు.